నినాదం
నిఖార్సైన జర్నలిజం

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM- XXV ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.P. No. 2646 OF 2024

Between:
Sri Ajmeera Papalal and Others. ... Petitioner
AND
Ranvir Logistics Rep by sri Babu rao Ranvir. And Others. ....Respondents

To,
1 Ranvir Logistics rep by Sri Bapu Rao Ranvir,R/o.Plot No. C-72,Amity Park ,Ghansimiy aguda, Shamshabad,Hyderabad.
(Owner of Truck bearing no.TS07 UL 6332).. ....R3

NOTICE

Please take notice that the above O P is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on 10-4-2026 at 10:30 a.m. in person or by an Advocate, failing which the case will be decided on merits in your absence.

// BY ORDER OF THE COURT //
E.MADHAN MOHAN ,
Advocate
H.No.9-5-302/1,
Raji Reddy Nagar,
Champapet,
Hyderabad.

పది పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

- **పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడి**

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 13 (నినాదం) : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 144 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేదమని, పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాప్ లు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందన్నారు. కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని సీపీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032, టి.ఎన్.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునదేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)**లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు),** ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://www.cholamandalam.com & www.auctionfocus.in**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

	[A]	[B]	[C]	[D]	[E & F]	[G]
క్ర. సం.	రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు	రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు)	స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ	స్వాధీనతా రకము	రిజర్వు ధర (రూ.లలో) బయానా (రూ.లలో)	వేలం తేది & సమయం
1	రుణ ఖాతా నం.(లు): HL25HBD000111589 1. శ్రీ/ శ్రీమతి వినీల్ కుమార్ అక్కెల్లి 2. శ్రీ/ శ్రీమతి అక్కెల్లిందిరా 3. శ్రీ/ శ్రీమతి అక్కెల్లిరాములు క్ర.సం.1, 2 & 3 కోసం చిరునామా : ఇం.నెం.18-204/14/1, ఈశ్వర్ కాలనీ, షద్నాగ, ఫరూఖ్ నగర్, శివాలయం ఆలయం, మహబూబ్ నగర్, తెలంగాణ - 509216 మరియు క్ర.సం.1, 2 & 3 కోసం చిరునామా : ఇం.నెం.4-4-, విట్టియాల్ గ్రామం మరియు గ్రా.పం. ఎన్ఎ. విట్టియాల్ గ్రామం ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, 509410.	తేది: 30.09.2025 నాటికి రూ. 23,10,610/- (రూపాయలు ఇరవై మూడు లక్షల పది వేల ఆరు వందల పది మాత్రమే)	రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, విట్టియాల్ గ్రామం వద్ద 121.36 చ.గ.ల విస్తీర్ణం నెం.4-4 (అసెస్‌మెంట్ నెం.601) గల ఇంటి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ఎ.మధుసూదన్ ఖాళీ ప్లాట్, దక్షిణం : ఎ.రత్నమ్మ ఇల్లు, తూర్పు : మల్లయ్య & ఇతరుల ఇల్లు, పడమర : జి.పి. రోడ్డు.	సింబాలిక్ స్వాధీనం	రూ. 42,16,868/- (నలభై రెండు లక్షల పదహారు వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) రూ. 4,21,686/- (నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే).	17.04.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో)
2	రుణ ఖాతా నం.(లు): HL10HBD000030452 1. శ్రీ/శ్రీమతి తొంటా ప్రవీణ్ 2. శ్రీ/శ్రీమతి టీ సత్తయ్య, క్ర.సం.1 & 2 కోసం చిరునామా : ఇంటి నం.3-94 హైతాబాద్, షాబాద్, కె.వి. రంగారెడ్డి, హైతాబాద్, ఫరూక్ నగర్, తెలంగాణ-509217 మరియు క్ర.సం.1 & 2 కోసం చిరునామా : సర్వే నం. 2/1/1/1/2 హైతాబాద్ షాబాద్ మండలం, కె.వి. రంగారెడ్డి బస్ స్టాప్ దగ్గర ఫరూక్ నగర్ 509217	తేది:12.11.2025 నాటికి రూ.21,18,653/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల యాభై మూడు మాత్రమే)	తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చేవెళ్ళ రంగారెడ్డి జిల్లా, షాబాద్‌మండలం, హైతాబాద్ గ్రామం మరియు గ్రామపంచాయతి లోగల సర్వే నం. 2/1/1/1/2 లో 202 చ.గ.ల విస్తీర్ణం ఇల్లు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** టేకుల ఆండాలు ప్లాట్, **తూర్పు:** టేకుల లక్ష్మన్న ప్లాట్ **పడమర:** హైతాబాద్ నుండి నక్కలపల్లి గ్రామం రోడ్డు.	సింబాలిక్ స్వాధీనం	రూ. 59,12,586/- (రూపాయలు యాభై తొమ్మిది లక్షల పన్నెండు వేల ఐదు వందల ఎనభై ఆరు మాత్రమే) రూ. 591,258/- (రూపాయలు ఐదు లక్షల తొంభై ఒకటి వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే)	17.04.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో)
3	రుణ ఖాతా నం.(లు): HL02HBD000059326 1. శ్రీ/శ్రీమతి గిన్నెల అశోక్ 2. శ్రీ/శ్రీమతి సంజీగిరి ఆశాజ్యోతి క్ర.సం.1 & 2 కోసం చిరునామా : ఇం.నెం.15-98 ఫ్రిజోన్ కాలనీ, కావేరమ్మపేట జడ్చర్ల, ప్రాథమిక పాఠశాల ద్వారా, స్టేషన్ జడ్చెర్ల, తెలంగాణ - 509301 మరియు క్ర.సం.1 & 2 కోసం చిరునామా : ఇం.నెం.1-6 సర్వే నెం. 311, 311/^A/1, 311/^A2, 311/^Lu, 311/^Pai, 311/^Pa Iki/^A/ ప్లాట్ నెం.50 బంజారాహిల్స్ కాలనీ, జడ్చర్ల గ్రామం. ఎన్ఎ జడ్చర్ల గ్రామం జడ్చర్ల మండలం మహబూబ్ నగర్ జిల్లా 509301 తెలంగాణ సర్వే నెం. 311, 311/^A/1, 311/^A2, 311/^Lu, 311/^Pai, 311/^Pa Iki/^A / ప్లాట్ నెం. 50 బంజారాహిల్స్, కాలనీ నా జడ్చర్ల గ్రామం జడ్చర్ల మండలం మహబూబ్ నగర్ జిల్లా 509301 తెలంగాణ జడ్చర్ల బస్ స్టాప్ స్టేషన్ జడ్చర్ల 509301.	తేది:10.09.2025 నాటికి రూ.38,13,578/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల పదమూడు వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)	తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా, జడ్చర్ల గ్రామం & మండలం, బంజారాహిల్స్ కాలనీ వద్ద 165 చ.గ.ల విస్తీర్ణానికి భూమి విస్తీర్ణం సర్వే నెం.311, 311/A/1, 311/A2, 311/Lu, 311/Py, 311/Pyk/A లోని జి+1 అప్పర్ ఫ్లోర్, బ్లాక్ నెం.5, ప్లాట్ నెం.50 కొత్తగా నిర్మితమైన ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నెం.55, పడమర : 33' అడుగుల రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.49, దక్షిణం : ప్లాట్ నెం.51. పైన తెలిపిన రోజున, నెల మరియు సంవత్సరమున అతను/ఆమె అయిన డిపాజిటర్ సాక్ష్యంలో	సింబాలిక్ స్వాధీనం	రూ. 59,12,586/- (రూపాయలు యాభై తొమ్మిది లక్షల పన్నెండు వేల ఐదు వందల ఎనభై ఆరు మాత్రమే) రూ. 591,258/- (రూపాయలు ఐదు లక్షల తొంభై ఒకటి వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే)	17.04.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో)
4	రుణ ఖాతా నెం.లు X0HLHBD00002552062 శ్రీ/శ్రీమతి రమావత్ లింగయ్య శ్రీ/శ్రీమతి ఈసలావత్ జ్యోతి ఇద్దరి చిరునామా: ఇంటి నెం. 256పి, ఎన్ఎఫ్‌సి నగర్, ఘట్‌కేసర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ - 501301 మరియు: ప్లాట్ నెం.252 పార్ట్ & 253 పార్ట్, బ్లాక్-బి, సర్వే నెం. 179, ఘట్‌కేసర్, ఎన్ఎఫ్‌సి నగర్ ఔటర్ రింగ్ రోడ్, హైదరాబాద్ 501301.	తేది: 27.05.2025 నాటికి రూ. 29,71,535/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల ఐదు వందల ముప్పై ఐదు మాత్రమే) మరియు దానిపై వడ్డీ	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఎస్ఆర్ఓ ఘట్‌కేసర్ పరిధిలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా) ఘట్‌కేసర్ మండలం, ఎన్ఎఫ్‌సి నగర్ జిపి పరిధిలో ఘట్‌కేసర్ రెవెన్యూ గ్రామం ఘట్‌కేసర్ గ్రామం వద్ద గల శ్రీనివాసం లేఅవుట్ ప్లాన్‌లో సర్వే నెం.179 భాగంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసితో 703 చ.అ.ల ప్లింత్ ఏరియా 150 చ.గ.లు లేదా 125.4 చ.మీ.ల విస్తీర్ణంలో బ్లాక్ బి, ప్లాట్ నెం.లు 252 భాగం & 253 భాగంలో సగం పూర్తయిన నివాసిత గృహం యావత్తు. **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.252 భాగం, **దక్షిణం:** ప్లాట్ నెం. 253 భాగం, **తూర్పు:** ప్లాట్ నెం. 266 భాగం మరియు 267 భాగం, **పడమర:** 33 అడుగుల వెడల్పు రోడ్డు.	సింబాలిక్ స్వాధీనం	రూ. 40,82,400/- (నలభై లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) రూ. 4,08,240/- (నాలుగు లక్షల ఎనిమిది వేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే)	17.04.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో)

తనిఖీ తేది & సమయం : 15.04.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన   కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 16.04.2026న సా. 05.00 గం॥ల వరకు.

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు **1. మహ్మద్ ఇమ్రాన్, మొబైల్ నెం.9640992929 మరియు ఇ-మెయిల్ : mohammedimrana@chola.murugappa.com, 2. వడ్డే శ్రీనివాస్ రెడ్డి, మొబైల్ నెం.9502143193 & ఇమెయిల్ : vaddesr@chola.murugappa.com,** వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 13.03.2026
ప్రదేశం: రంగారెడ్డి, మహబూబాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

టీవీఆర్ మోడల్ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కుత్బుల్లాపూర్, మార్చి 13 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూపకాలనీ టివిఆర్ మోడల్ హై స్కూల్ టి వి ఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో యూకేజీ చిన్నారులపదోన్నతి చెందిన చిన్నారులను పట్టభద్రుల ను చేసి ప్రమోషన్ ఇచ్చింది. చిన్నారులు ఆట పాటలతో తల్లిదండ్రులను, ఉపాధ్యాయ బృందాన్ని ఆకట్టుకున్నారు. అనంతరం టి వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ బుడిబుడి అడుగులతో పాఠశాలలో అడుగుపెట్టి ఆటపాటలతో పాటు మంచి వాగ్దాటి, విద్య పట్ల పట్టుదల, జిజ్ఞాస, ఆత్మస్థైర్యం తోపాటు క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవ మర్యాదలను నేర్చుకోవడం వంటి పద్ధతులను అలవర్చుకొని తమ విద్యార్థులు రాణించాలని ఆ పాఠశాల యాజమాన్యం ధ్యేయం అని పేర్కొన్నారు. ఈరోజు పిల్లలు చూపిన క్రమశిక్షణ సాంస్కృతిక ముత్యాలు చక్కటి ఆంగ్ల భాష ఉచ్ఛరణ తో స్పీచ్ వంటి కళా నైపుణ్యాలను ప్రదర్శించి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అబ్బురపరిచారు. చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ "మా పిల్లల పట్ల యాజమాన్యం తీసుకునే శ్రద్ధ విద్యా ప్రమాణాలు చాలా అద్భుతంగా ఉన్నాయని మా చిన్నారులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్న టివిఆర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ టి.కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ టి.అరుణ కుమారి పట్టభద్రులైన చిన్నారులను ఆశీర్వదిస్తూ శుభాశీస్సులు అందజేశారు.

ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు పోయినా మరిన్ని వస్తాయి

గీతం కాంక్లేవ్‌లో అభిప్రాయపడ్డ పరిశ్రమ నిపుణులు

అమీన్‌పూర్, మార్చి 13 (నినాద): మండలంలోని కృత్రిమ మేధస్సు (ఏఐ) విస్తృత వినియోగం వల్ల తొలిదశలో కొన్ని ఉద్యోగాలు పోయినా, మున్ముందు మరిన్ని అందుబాటులోకి వస్తాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను ఏఐ స్థానభ్రంశం చేయవచ్చని, అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులో వస్తాయని అంచనా వేశారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) ఆధ్వర్యంలో 'భవిష్యత్తును ఇంజనీరింగ్ చేయడం: ప్రధాన రంగాలలో ఆవిష్కరణలు' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన మూడవ దఫా ఇండస్ట్రీ కాంక్లేవ్ విజయవంతంగా ముగిసింది. రానున్న రోజులలో ఉద్యోగ మార్కెట్ విస్తరిస్తూనే ఉంటుందని, అయితే ఏఐ ఆధారిత యుగానికి తగిన నైపుణ్యాలను విద్యార్థులు సమకూర్చుకోవాలని నిపుణులు సూచించారు. ముఖ్యంగా ఇంటర్న్ షిప్ లు, పరిశ్రమల సందర్శన, ఆచరణాత్మక అభ్యాసం ద్వారా తమ జ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరచుకోవాలన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన ఏఐపై పట్టు సాధించాలని ప్రోత్సహించారు. పరిశ్రమతో సహకారం, చురుకైన అభ్యాసం, సానుకూల దృక్పథం యొక్క ప్రాముఖ్యతను కూడా వారు నొక్కి చెప్పారు. సాంకేతిక నైపుణ్యాలు, జ్ఞానానికి మించి నియామకాలలో 75 శాతం విజయానికి ఆయా అభ్యర్థుల ప్రవర్తన, వైఖరి కారణమని వారు స్పష్టీకరించారు. కోర్ ఇంజనీరింగ్ కు పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై గీతం యాజమా న్యాన్ని అభినందించారు. దీనివల్ల పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య అంతరం తగ్గి అందరికీ మేలు జరుగుతుందన్నారు. ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో ఎన్ఎక్స్ పీ సెమీకండక్టర్స్ లో ఇండియా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ అధిపతి ప్రీత్ యాదవ్, స్టెల్లాంటిస్ లో డెలివరీ లీడ్ సుమన్ గోర్లా ముఖ్య అతిథులుగా పాల్గొని, కీలకోపన్యాసాలు చేశారు. కోర్ ఇంజనీరింగ్ రంగాల భవిష్యత్తును రూపొందించడంలో ఆవిష్కరణ, పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వారు ప్రధానంగా ప్రస్తావించారు. ఇండస్ట్రీ కాంక్లేవ్ లో భాగంగా, ప్రముఖ పరిశ్రమ నిపుణులతో మూడు ప్యానెల్ చర్చలు జరిగాయి. 'పారిశ్రామిక భవిష్యత్తును నడిపించడం: శక్తి, చలనశీలత, తయారీ' శీర్షికన జరిగిన తొలి ప్యానెల్ చర్చలో యాక్సిస్ ఎనర్జీ మానవ వనరుల విభాగాధిపతి వీణ పుత్రేవుల; ప్రజ్ ఇండస్ట్రీస్ డీజీఎం యోగేష్ ఖటాలే; ఓడీఎఫ్ డీజీఎం కె.సి. మోహన్; అల్ట్రాటెక్ అధిపతి (ఆపరేషన్స్-సెల్స్) ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. దీనిని మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జయ ప్రకాష్ శ్రీవాస్తవ సమన్వయం చేశారు. 'వ్యూహాత్మక మార్పు: హార్స్ పవర్ నుంచి కంప్యూట్ పవర్'కు అనే అంశంపై నిర్వహించిన రెండో ప్యానెల్ చర్చలో డ్రోనవేషన్ ఇండస్ట్రియల్ ఏఐ డ్రోన్ సీఈవో డాక్టర్ సౌరభ్ శ్రీవాస్తవ; ఎంఓస్పార్ట్స్ సీటీవో డాక్టర్ ఎ. కృష్ణకాంత్; అనలాగ్ పోర్ట్ లో అనలాగ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ వై. షమీర్; బాష్ ఫంక్షనల్ ఎక్సలెన్స్ లీడ్ వంశీ మగపు; గ్లోబల్ ఫౌండ్రీస్ ఎస్ఎంటీఎస్ డిజైన్ ఇంజనీర్ ప్రియాంకర్ మాథురియా పాల్గొన్నారు. దీనిని గీతం బీటెక్ (ఈఈసీఈ) మూడో ఏడాది విద్యార్థిని పర్ణిక సురేష్ సూరిసెట్టి సమన్వయం చేశారు. 'సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం: కోర్ ఇంజనీరింగ్ లో అవకాశాలు' శీర్షిక జరిగిన మూడో ప్యానెల్ చర్చలో బాష్ యూనివర్సిటీ రిలేషన్స్ ప్రణీత్ సరన్; స్టెల్లాంటిస్ లోని టాలెంట్ అక్విజిషన్ లీడ్ నిషితా రాయ్ పాల్గొనగా, సీజీసీ ప్రతినిధి ఎల్. వంశీకృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ప్యానలిస్టులు గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను సందర్శించారు. అధునాతన అభ్యాసం, పరిశోధనలకు మద్దతుగా ప్రపంచ స్థాయి సౌకర్యాలను ఏర్పాటు చేసినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని వారు అభినందించారు. తొలుత, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు స్వాగతోపన్యాసం చేయగా, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సూచించారు. సీజీసీ అసిస్టెంట్ మేనేజర్ కె.వాసుదేవ్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఇందులో సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతారెడ్డి, కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరమ్ Q parc, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్ వారిలో విలీనమైనారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చినారు**) నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. సదరు రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించటంలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిర్దర్గళ ఆస్తిగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా ఒప్పందం రేటు ప్రకారం చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో కింద తెలిపినట్లు చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటిని బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల పేరు		
1) మహేష్ T, తండ్రి శివ చరణ్, వయస్సు:44 సం., వృత్తి:వీర వుడ్ ఫర్నిచర్ వర్క్స్, డోర్నకల్, #5-15-3/1, రైల్వే క్వార్టర్స్, డోర్నకల్, వరంగల్, సెల్:7036707267. **2) శివ చరణ్ తుర్కెల్,** తండ్రి రాం కిషన్, వయస్సు:67 సం., వృత్తి:వ్యాపారం, #3-1-131, స్టేషన్ రోడ్, భగత్ సింగ్ విగ్రహం, డోర్నకల్, వరంగల్, సెల్:7799288164. **3) మూల్‌చంద్ తుకెల్,** తండ్రి రాం కిషన్, వయస్సు:55 సం., వృత్తి:H. అటెండెంట్ SC రైల్వే కాజీపేట్, #21-4-118, రైల్వే క్వార్టర్స్ నెం.259/8, చింతల్ బస్తీ, రైల్వే కాలనీ, కాజీపేట, హనమకొండ, వరంగల్, సెల్:8341281147.	ఎన్‌పిఏ తేది : 30.06.2017	డిమాండ్ నోటీసు తేది: 14.02.2026
	రావల్సిన బకాయి మొత్తం : రూ.23,09,030/-	రుణ మొత్తం : రూ.5,00,000/-

MABOBTF1606290012: స్థిరాస్తి వివరణ : శివ చరణ్ తుర్కెల్, డాక్యుమెంట్ నెం.**3706/2016.** ఓపెన్ ప్లాట్, విస్తీర్ణం **200 చ.గ. లేదా 179 చ.మీ.,** సర్వే నెం.15/A, డోర్నకల్ గ్రామం & మండలం, వరంగల్ జిల్లా. **సరిహద్దులు : ఉత్తరం :** స్క్. చంద్ పాషా స్థలం; **దక్షిణం :** కునారపు బుచ్చయ్య ఇల్లు; **తూర్పు :** ఖాజా మియా ఇల్లు; **పడమర :** G.P. రోడ్డు.

...రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసులు

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులను (వర్తించినచో) ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేది నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) కింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతను నిషేధించడమైనది.

తేది : 11.03.2026
ప్రదేశం : ఖమ్మం

అధికృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

12 × 12 cm

బ్యాంక్ ఆఫ్ ఇండియా
"మెగా సంఝౌతా క్యాంపెయిన్"
మొండి బకాయిల పరిష్కారానికి సువర్ణావకాశం

BOI
Relationship beyond banking

హైదరాబాద్ మార్చి 13 (నినాదం): ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రుణగ్రహీతలకు ఊరటనిచ్చేలా బ్యాంకు ఆఫ్ ఇండియా (హైదరాబాద్ జోన్) అసెట్ రికవరీ విభాగం దేశవ్యాప్తంగా "మెగా సంఝౌతా క్యాంపెయిన్" ను ప్రకటించింది. ఈ కార్యక్రమం 2026, మార్చి 16 నుండి 20వ తేదీ వరకు దేశంలోని అన్ని బ్యాంకు శాఖలు, జోనల్ మరియు FGMO కార్యాలయాల్లో నిర్వహించ బడుతుంది. వ్యాపార నష్టాలు, అనారోగ్య సమస్యలు లేదా ఇతర అనివార్య కారణాల వల్ల సకాలంలో రుణాలు చెల్లించలేకపోయిన వారి కోసం ఈ వన్-టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. ముఖ్యంగా చిన్న మరియు మధ్యతరహా మొండి బకాయి ఖాతాల పరిష్కారానికి బ్యాంకు ఈ పథకం కింద భారీ రాయితీలను అందిస్తోంది. రుణ విముక్తి పొందాలనుకునే వారికి ఇదొక "సువర్ణావకాశం" అని పేర్కొంటూ, మొండి బకాయిలు ఉన్న రుణగ్రహీతలందరూ ఈ ఐదు రోజుల వ్యవధిలో తమ ఖాతాలను సెటిల్ చేసుకోవాలని బ్యాంకు విజ్ఞప్తి చేసింది.

ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో..
భారీ క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్

హైదరాబాద్, మార్చి 13 (నినాదం): ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇండియన్ బ్యాంక్ మార్చి 12, 2026న మెగా రామ్ (రిటైల్, అగ్రికల్చర్ మరియు MSME) క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. 8 జోన్లు మరియు 3 ఎంసిబిల పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 1422 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తిరుపతిలో జరిగిన పంపిణీ కార్యక్రమానికి హైదరాబాద్ ఎఫ్జీఎం ప్రాణేష్ కుమార్ హాజరై జోనల్ మేనేజర్ సెల్వరాజ్ ఎం సమక్షంలో లబ్ధిదారులకు శాంక్షన్ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాణేష్ కుమార్ మాట్లాడుతూ కస్టమర్ కేంద్రీకృత రుణాల ప్రాముఖ్యతను వివరించారు మరియు ఇండ్‌స్మార్ట్, ఇండ్‌స్మార్ట్ బిజ్ వంటి మొబైల్ అప్లికేషన్ల ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో లబ్ధిదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జోన్లలో జరిగిన ఈ కార్యక్రమాల్లో డీఆర్‌డీఏ, మెప్మా ప్రభుత్వ అధికారులు మరియు బ్యాంక్ జోనల్ మేనేజర్లు కె. శ్రీనివాస్, స్వర్ణ ప్రభ సుందరాయ్, సుధాకర రావు పిఎస్ఎస్, గౌరీ శంకర్ రావు ఎన్, ముత్తిన రాజేష్, కత్తుల రాజ్ కుమార్, అవధేష్ కుమార్ పుర్బే తమ బృందాలతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు రుణ పత్రాలను అందజేశారు.

భద్రాద్రి బ్యాంక్ చైర్మన్
చెరుకూరి కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు

ఖమ్మం, మార్చి 13 (నినాదం): ఖమ్మం గాంధీ చౌక్‌లోని భద్రాద్రి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్యాంక్ సీఈఓ దాసరి వేణుగోపాల్ మాట్లాడుతూ, 1997లో కేవలం ఒక శాఖతో ప్రారంభమైన భద్రాద్రి బ్యాంక్, నేడు 25 బ్రాంచ్‌లతో రాష్ట్రంలోనే నాలుగో అతిపెద్ద కో-ఆపరేటివ్ బ్యాంక్‌గా అవతరించిందని కొనియాడారు. వెయ్యి కోట్ల టర్నోవర్‌కు చేరువలో ఉన్న ఈ బ్యాంక్, వేలాది మంది వినియోగదారులకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తోందని తెలిపారు. చైర్మన్ కృష్ణమూర్తి నేతృత్వంలోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని, ప్రస్తుతం సుమారు 250 మందికి పైగా ఉద్యోగులు ఇక్కడ ఉపాధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. 1996లో ఒక చిన్న మొక్కగా నాటిన ఈ సంస్థ నేడు మహావృక్షమైందని, భవిష్యత్తులో మరింత అగ్రగామిగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ పుట్టినరోజును పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఏజీఎం నాగుబండి శ్రీనివాసరావు, వివిధ శాఖల మేనేజర్లు మరియు ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ బ్రాంచ్

बैंक ऑफ़ बड़ौदा
బ్యాంక్ ఆఫ్ బరోడా

6, 213, డిఎన్-2, సివిఆర్ఎన్ రోడ్, ఇన్‌స్పెక్షన్ బంగ్లా ఎదురుగా, క్రిస్టియన్ కాలనీ, కరీంనగర్, తెలంగాణ-505001, మొబైల్ నెం.79933 16580.

వాహన ఇ-వేలము సంక్షిప్త ప్రకటన

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి పొందడమైనది/ జప్తు చేయడమైనది మరియు వాటిని **"ఏది ఎక్కడ ఏలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

రుణగ్రహీత పేరు & చిరునామా : శ్రీ వేముల సందీప్, ఇం.నెం.3/3/120, పెద్దబజార్, సిరిసిల్ల, తెలంగాణ. **ఖాతా నెం. 24840600005441, CIF ID: AZJ067344. బాకాయి మొత్తం : తేది : 31.01.2026 నాటికి రూ.6,74,179/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల నూట డెబ్బై తొమ్మిది మాత్రమే)** ఒప్పంద రేటు బకాయి వంతున తదుపరి వడ్డీ + ఏవైనా ఉంటే న్యాయ పరమైన ఖర్చులు (ఏదైనా వసూలు జరిగి ఉంటే ఆ మొత్తాన్ని మినహాయించి).

క్ర. సం.	వాహనం యొక్క వివరణ	రిజర్వు ధర	బయానా
	Vehicle Type: Four Wheeler Vehicle **Vehicle Make & Model: TOYOTA GLANZA** **Date of Registration:13.01.2022, Colour: Gaming Grey** **Chasis.No:MBHGWBB22SML806493,** **MFG Month/Year: 11/2021, Fuel Type: Petrol,** **Engine. No. K12MN4745944, Reg. No. TS23F0211,**	రూ. 4,86,000/-	రూ. 48,600
		కనీసం బిడ్డు పెంపుదల మొత్తం రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే)	

ఖాతా పేరు : SARFAESI వేలము ఖాతా, ఖాతా నెం.24840015181869, IFSC కోడ్ BARB0KARIM (ఐదవ లెటర్ -సున్న), బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్ : బ్యాంక్ ఆఫ్ బరోడా, కరీంనగర్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము : https://www.baanknet.com. ఇ-వేలము తేది/ రోజు/ సమయం : 30.03.2026 సోమవారం ఉ.10.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల ఆటో టైం పొడిగింపుతో), బిడ్డు దాఖలుకు ఆఖరి తేది : 30.03.2026న సోమవారం సా.5.00 గం.లలోగా, ఆసక్తి గల కొనుగోలుదారులు/ బిడ్డర్లు తేది : 29.03.2026న లేదా ఆలోగా ఉ.10.00 గం.ల నుండి సా.5.00 గం.ల సమయంలో వాహనము తనఖీ చేసుకోగలరు (హెచ్‌కెజిఎన్ పార్కింగ్ యార్డు 11 వద్ద నాగార్జున సాగర్ రోడ్, శ్రీరాంనగర్ కాలనీ, తుర్కయంజాల్, తెలంగాణ, హైదరాబాద్-501510 మొబైల్ నెం.+91 7981699637).

ఇ-వేలము తేది : **30/03/2026** | బ్యాంక్‌నెట్ ప్రాపర్టీ ఐడి : **BARBVSANDEEP** | ఆక్షన్ ఐడి : **275339**

ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:
1) ఎటువంటి కారణము తెలపకుండా అందిన అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచ్చు/ నిరాకరించుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. **2)** ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును స్వీకరించుట/ నిరాకరించుట/ వాయిదా/ రద్దు చేయుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. **3)** అధీకృత అధికారి పరిజ్ఞానం తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి తాకట్టు రుణ భారములు లేవు అయినప్పటికి ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణ భారములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను. **(వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://baanknet.com కు రెఫర్ చేయవలెను).**
అమ్మకం యొక్క సవివరణమైన నియమనిబంధనల కొరకు కాగోరు బిడ్డర్లు వెబ్‌సైట్ లింక్ : **https://www.baanknet.com** ను చూడండి / రిఫర్ చేయండి మరియు సంప్రదించు వ్యక్తి **శ్రీ గౌరంగ చరణ్ బారీక్** (బ్రాంచ్ హెడ్) మొబైల్ నెం.+ 91 **79933 16580.**
గమనిక : బిడ్డరు అన్ని ఆర్‌టిఓకు సంబంధించిన ఛార్జీలు మరియు వ్యయాలను భరించవలెను.

తేది: 13.03.2026, ప్రదేశం: కరీంనగర్   **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా**

బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
అధ్యక్ష, కార్యదర్శులను కలిసిన రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, మార్చి 13 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్ గా నియమితులు అయినారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ని, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి లను శుక్రవారం రావుల శేషగిరి వారిని వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్, యువ నాయకులు రావుల పృథ్వీ, ఉమ్మడి గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కౌన్సిల్ సభ్యులు కండి శ్రీరాములు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, 128 చింతల్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సదానంద్, సుభాష్ నగర్ డివిజన్ నాయకులు యాదగిరి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లపై అపోహలు వద్దు

- **బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి**

కీసర, మార్చి 14, (నినాదం): కీసర సర్కిల్, ఘట్కేసర్ ఈశ్వర ఏజెన్సీ సందర్శన జిల్లా సివిల్ సప్లై అధికారులు, ఐఓసీఎల్ అధికారులతో మాట్లాడి పరిస్థితులపై సమీక్ష, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో సోషల్ మీడియాలో గ్యాస్ సిలిండర్ల కొరతపై వస్తున్న అపోహలకు ప్రజలు లోనుకాకూడదని మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఘట్కేసర్‌లోని ఈశ్వర ఏజెన్సీ గోదాం, కార్యాలయాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఐఓసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి గ్యాస్ సరఫరా పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వ సూచనలను పాటిస్తూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్, సీనియర్ నాయకుడు గాయాలు రాజేష్, మేనేజర్ వెంకటేష్, గోడౌన్ ఇంచార్జి సుమన్, డెలివరీ ఏజెంట్ రఫీక్, ఆపరేటర్స్, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.